కథ

# జాబిలీ

## ద్విభాష్యం రాజేశ్వరరావు

సంధ్యావందనం ముగించి లేచేను. బనీను వేసుకొని బయటకు వరండాలోనికి వచ్చాను. ఎదురుగా బల్లమీద ఆ వేల్టి దినపత్రిక పడేసి ఉంది. పేపరు తీసుకుని వాలు కుర్చీలో కూల బడ్డాను. సమయం సుమారు ఎనిమిదిన్నర గంటలు అవతూంది. మెల్లగా పేజీలు తిరగవేస్తూ పేపరు చదవడానికి ఉపక్రమించాను.



గడచిన ఎనిమిది సంవత్సరాలుగా దినచర్య ఇలాగే ప్రారంభమవుతూంది. పూజ ముగించి, ఓ గంటసేపు పేపరు చదవడం, తర్వాత నేను రాస్తున్న జ్యోతిష గ్రంథంలోని విషయాలమీద ప్రామాణికాల కోసంరకరకాల పుస్తకాలు తిరగేయటం, తరువాత మా ఆవిడతో కలసి భోజనం చేయడం, ఓ రెండు గంటల నిద్ర, సాయంకాలం ప్రయివేటు పిల్లలకి పాఠాలు చెప్పడం, ఈ విధంగానే రోజులు గడిచి పోతున్నాయి. ఎనిమిదేళ్ల క్రితం మా ఊరిఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని పదవీ విరమణ చేసినప్పటినుంచీ అటూ ఇటూగా ఇదే చర్య. పెద్ద కూతుళ్ళిద్దరికీ సర్వీసులో ఉండగానే పెళ్లిల్లు చేసి అత్త వారింటికి పంపేసాను. కాస్త ఆలస్యంగా పుట్టిన ఆఖరు దానికి కూడా పెళ్లి చేసేస్తే ఉన్న కాస్తా బాధ్యతా తీరిపోతుంది. అందుకే అలసట, అలజడి లేకుండా రోజులు గడిచి పోతున్నాయి.

అంతట్లోనే వీధిలో ఏదో అలజడి మొదలయింది. పేపరు పక్కన పడేసి, మెల్లగా లేచి బయటికి వచ్చాను. రోడ్డుమీద కోలాహలం అంతకంతకూ పెరుగుతోంది. ''మీ విలువైన ఓటు ఫలానా పార్టీకే వేయండి'' అంటూ లౌడ్ స్పీకరులో రణగొణధ్వనులు వినిపించేయి. ఎలక్షన్లు దగ్గరకొస్తున్నాయి. ఈసారి అటు దేశానికి, ఇటు రాష్ట్రానికి ఒకేమాటు ఎన్నికలు జరుగుతున్నాయి. కోలా

Story

హలం మరీ దగ్గరయింది. వరుసగా మూడు టాపు లేని జీపులు మెల్లగా కదులుతూ వచ్చి, మా ఇంటి ముందు ఆగాయి. జీపు ఇరుపక్కలా నడుస్తున్న కార్యకర్తలు వారి చేతుల్లో ప్లే బోర్డులు పక్కనే పెట్టి గేటు తలుపులు తెరుచుకొని బిలబిల లాడుతూ, మా ఇంట్లోకి వచ్చేరు. వారి వెనకగా తెల్లని మల్లెపూవు ల్లాంటి బట్టల్లో ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులి ద్దరూ రెండు చేతులూ ఎత్తి నమస్కరిస్తూ లోనికి వచ్చారు. వాళ్లిద్దరూ స్థానికులే! నాలుగు పదుల వయస్సులో ఉన్నవారే! మా స్కూల్లో నా దగ్గర పాఠాలు చదువుకున్న వాళ్లే! నా చేత మొట్టికాయలు తిన్నవారే! నా మీద గౌరవం వున్న వారే! అందులో ఒకని పేరు త్రినాథ రావు. ఇంకొకడు వేంకట్రావు. పాలక పార్టీ ఎం.పి. టికెట్టు ఈసారి పంచదార మిల్లు ఓన రు త్రినాథరావుకు దక్కింది. అసెంబ్లీ టికెట్టు గతంలో పార్టీలో పని చేస్తూ చనిపోయిన వాళ్ల న్నయ్య మీద గౌరవం కొద్దీ బస్సుల ఓనరు వెంకట్రా వుకి ఇచ్చేరు. ఒక ఊళ్లోనే ఉంటున్నా, వాళ్ల వాళ్ళ వ్యాపారాల వలన, హడావిడి వలన వాళ్ళు నా దగ్గ రకి రావడం మాత్రం తక్కువ.

''రండి'' అంటూ వారిని ఆహ్వానించేను. ఒక వారగా ఉన్న కుర్చీలు ముందుకు లాగబోయాను.

''మీరేం వ ర్రీ అవకండి మాష్టారూ! మీరలా కూర్చోండి'' అంటూ వెంకట్రావు చొరవగా నా రెండు చేతులూ పట్టుకుని పడక కుర్చీలో కూర్చోబె ట్టాడు. తరువాత వాళ్లిద్దరూ చెరో కుర్చీ లాగి వాటిలో కూర్చున్నారు. అనుచరగణం అంతా బయటే నిలబడిపోయారు.



సంభాషణ ఎలా ప్రారంభించాలో తెలియక ''ఏమిటి విశేషం?'' అన్నాను నవ్వుతూ. త్రినాథ రావు కుర్చీని నాకు మరింత దగ్గరగా జరుపు కుంటూ అన్నాడు ''మాష్టారూ! మీరు మాకు చదు వులు చెప్పారు. మేమందరమూ ఇలా వృద్ధిలోకి వచ్చేము అంటే అదంతా మీ చలువే!''

వెంకట్రావు సవినయంగా లేచి నిలబడి ''ఈ మధ్యనే ఓ చిట్‌ఫండ్ కంపెనీ కూడా ప్రాంభిం చాను మాష్టారూ! వ్యాపారం బాగానే అందుకుంది. అంతా మీ దయ!'' అంటూ వంగి నమస్కరించి మళ్లీ కూర్చున్నాడు.

''చాలా సంతోషం బాబూ! మీరిలా వృద్ధిలోకి వచ్చినందుకు, మరో పది మందికి సాయం చేస్తు న్నందుకు, నాకు చాలా ఆనందంగా వుంది. ఏ గురువు కైనా తన దగ్గర చదువుకున్న వాళ్లు గొప్ప వాళ్లయ్యారంటే చూసి గర్వించడం కంటే తృప్తి ఏముంటుందీ?'' అన్నాను.

''మాష్టారూ! మన నియోజకవర్గం నుండీ ఎంపీగా పోటీ చేయడానికి నాకు పార్టీ టికెట్టు ఇచ్చింది. మన వెంకట్రావుకి అసెంబ్లీ టికెట్టు వచ్చింది. ఇద్దరమూ కలిసే ప్రచారం చేద్దాం అను కుంటున్నాం. రేపు ఇరయ్యైనిమిదో తేదీ నామినే షను వేయడానికి ఆఖరి రోజు. ఇంకో అయిదు రోజులే గడువుంది. మంచి ముహూర్తం చెబితే, మీరు చెప్పిన సమయానికే మేం నామినేషన్లు వేస్తాం. నా నక్షత్రం రేవతి రెండో పాదం..'' అంటూ త్రినాథరావు మాటలాపి, వెంకట్రావు వంక చూశాడు. వెంకట్రావు తన జేబులోంచి ఓ కాగితం తీసి, ''ఇది నా జాతక చక్రం మాష్టారూ! ఎపుడో పదేళ్ల కిందట మీరే వేసి పెట్టారు'' అంటూ దాన్ని నా కందించాడు. పడక కుర్చీ పక్కనే బల్లమీద ఉన్న పంచాంగం తెరచి ముహూర్తం లెఖ్ఖలు కట్టాను. తరువాత త్రినాథరావు వంక తిరిగి,

'28వ తారీఖు, ఏకాదశి, బుధవారం బ్రహ్మాం డంగా ఉంది. మీ ఇద్దరి నక్షత్రాలకీ కూడా పద కొండు గంటల నాలుగు నిమిషాలకి ఉన్న ముహూర్తం అతికినట్లుగా సరిపోయింది. అందు కని, ఆవేళ ఆ సమయానికి మీ నామినేషన్లు వేయండి. శుభస్య శీఘ్రం'' అన్నాను.

''అంతా మీ ఆశీర్వాదబలం!'' అన్నాడు వెంక ట్రావు.

''అమ్మాయ్! కాస్తా పసుపు పట్రా'' అని లోనికి తిరిగి కేక వేసాను.

మధ్యగది తెర వెనుకనే నిలబడి ఉన్నట్టుంది, మా అమ్మాయి శ్రీదేవి. ''ఆ తెస్తున్నాను నాన్నా'' అంటూ చిటికలో చిటికెడు తడి పసుపుతో తిరిగి వచ్చింది. ముహూర్తాలు చెరో కాగితం మీద రాసి మా చేతికందించాను. వాటికి పసుపు బొట్లు పెట్టి

తిరిగి నా చేతికిచ్చింది. నేను కుర్చీలోంచి లేచి వారి ద్దరికీ చెరో కాగితం అందిస్తూ..

''తలపెట్టిన కార్యంతప్పకుండా విజయవం తంగా పూర్తవుతుంది'' అన్నాను.

వారిద్దరూ సవినయంగా కాగితాలు అందు కుని, వాటిని కళ్ళకద్దుకుని, మడిచి జేబులో పెట్టు కుని, తర్వాత తిరిగి నా కాళ్లకు నమస్కరించారు.

''అబ్బెబ్బే.. ఏమిటిదంతా'' అంటూ వాళ్ళిద్దరినీ లేవదీసి ''ఇష్టకార్య సిద్ధి రస్తూ! విజయోస్తూ!'' అని వాళ్ళిద్దరి భుజాలు తట్టి ''శుభం! వెళ్ళిరండి!'' అన్నాను.

వాళ్ళిద్దరూ ఆనందంగా మరొకసారి నమస్కరించి బయటకు నడిచారు. వాళ్లిద్దరూ బయటికి వెళ్లారో లేదో ''త్రినాథరావుగారికి జై, వెంకట్రావుగారికి జై'' అంటూ కార్యకర్తల కోలాహలం మిన్నుముట్టింది. వాహనాలు మెల్లగా ముందుకు కదిలి పోయాయి.

లోపల వరండాలోకి వచ్చాను. మా అమ్మాయి తడి పసుపు రెండు వేళ్లమధ్య రాపాడిస్తూ, నవ్వుతూ అక్కడే నిలబడి ఉంది. నాకెందుకో ఆ నవ్వు కొంత విచిత్రంగా తోచింది.

''ఎందుకమ్మా అలా నవ్వుతున్నావు?'' అన్నాను సాలోచనగా ఆమె వంక చూస్తూ!

''నాన్నా! నువ్వు వాళ్ళిద్దర్నీ ఏమని ఆశీర్వదిం చావు?'' అంటూ కాస్త కొంటెగా అడిగింది.

నేను చిరునవ్వుతో ''ఇష్ట కార్య సిద్ధిరస్తూ! విజ యోస్తు! అని ఆశీర్వదించాను. అలా అడుగుతు న్నావేం? నువ్వూ విన్నావుగా!?'' అన్నాను.

''నాన్నా! నిన్న రాత్రి భోజనం చేస్తుండగా నాకూ, అమ్మకీ, నీ పెళ్లవకముందు జరిగిన సంఘ టన ఒకటి చెప్పావు, గుర్తుందా?'' అని అడిగింది.

''ఏమిటమ్మా?'' అన్నాను ఏమి చెప్పానో గుర్తురాక!

''అదే, నీ పెళ్లవక ముందు చింతలిపల్లి గ్రామంలో నువ్వు పని చేస్తున్నప్పుడు జరిగిన ఓ సంఘటన గురించి చెప్పావు కదా!'' అంటూ చిన్నగా నవ్వి ''పసుపు చేతులు కడుక్కు వస్తా నుండు'' అని లోనికి వెళ్లిపోయింది.

నేను వాలుకుర్చీలో కూలబడ్డాను. నిన్నరాత్రి వాళ్లకి చెప్పిన సంఘటన నాకు స్ఫురించింది. అయితే 'దానికి, దీనికి ఏమిటి సంబంధం?' అని ఆలోచిస్తూ వుంటే, నిన్న రాత్రి వాళ్లకి వివరించి చెప్పిన సుమారు నలభయ్యయిదేళ్ల క్రితం నాటి ఆ సంఘటన మదిలో మెదిలింది.

***

అపుడు నా వయసు సుమారు ఇరవయ్యేళ్లు. మా నాన్నగారి ముగ్గురి మగ సంతానంలో నేను ఆఖరువాడ్ని. నాకిష్టమయిన మేథమేటిక్స్ సబ్జెక్టుతో డిగ్రీ 'డిస్టింక్షన్'లో పాసయ్యాను. చదువుకుం టూనే, మరొక వంక సాయంకాలం పూట యస్. యస్.యల్.సి. విద్యార్థులకు లెక్కలు బోధిస్తూ వుండేవాడిని. వారిలో మా జిల్లా సబ్ కలెక్టరుగారి అబ్బాయి కూడా ఉండేవాడు. నా లెక్కల పరి జ్ఞానం గురించి వాళ్లబ్బాయి ద్వారా తెలుసుకున్న సబ్ కలెక్టర్‌గారు, నా రిజల్టు వచ్చిన మరునాడే మానాన్నగారికి, ఓ రెవిన్యూ ఇన్‌స్పెక్టరు ద్వారా కబురు పెట్టారు.

''మన జిల్లాలో ఏజెన్సీలో చింతలిపల్లి అప్పర్ ప్రైమరీ స్కూళ్ళో ఓ లెక్కల మాష్టారి పోస్టు ఖాళీగా ఉంది. ఆ ఊళ్ళో దోమలు ఎక్కువ!, దొంగలూ ఎక్కువే!. పెళ్ళాం పిల్లలతో ఉన్న ఏ మాస్టరయినా ఆ ఊరు వెళ్లడానికి జంకుతున్నాడు. మీ వాడికి ఇంకా పెళ్ళి, పెటాకులు లేవు కదా! మీ వాడు వెళ్తానంటే, ఆ పోస్టులో వేయిస్తాను. ఆరంభంలో అరవై రూపాయ లిస్తారు..'' అది ఆయన కబురు సారాంశం.

మా నాన్నగారు నా వంక తిరిగి ''ఏమంటా వురా?'' అని అడిగారు.

నేను నీళ్లు నములుతూ ఉంటే, ''మేష్టారు గిరీ అంటే ఊళ్ళో నలుగురి మధ్యా గౌరవం ఉంటుంది. చింతలిపల్లి ఏజెన్సీ అయితే అయింది కానీ, శుభ్ర మయిన పాలూ, పెరుగు దొరుకుతాయి. మంచి పట్టుతేనె, కుంకుడు కాయలూ దొరుకుతాయి. మరింక ఆలోచించకు'' అంటూ నాన్నగారు గట్టిగా చెప్పేసరికి కాదనలేకపోయాను.

మరునాడే నేను సబ్ కలెక్టరు గారిని కలవడం, ఆయన డి.ఇ.ఓ.గారికి ఓ ఉత్తరం రాసివ్వడం, చింతలిపల్లి గ్రామ పాఠశాలలో లెక్కల టీచరుగా నేను ఆర్డరు తెచ్చుకోవడం... ఇదంతా అయిదు రోజుల్లో జరిగిపోయింది.

ఆ మరుసటి వారంలోనే మంచి రోజు చూసు కుని, ఓ రేకు పెట్టె, ఓ చాప పట్టుకుని చింతలిపల్లి గ్రామం వెళ్లి లెక్కలు టీచరుగా జాయినయి పోయాను. పాఠశాలకు రెండు వీధుల అవతల ఓ మిద్దె ఇంటిలో రెండు గదుల వాటాను గ్రామస్థులు నాకు ఉచితంగానే ఏర్పాటు చేసారు. గ్రామ పెద్ద ఇంటి నుండి రోజూ పొద్దుటే పాలు, పెరుగు వచ్చేవి. స్వయం పాకంతోనే కాలం గడపటం ఆరంభించాను.

అక్కడ స్కూలు అనబడే పాకల్లో లేదా చెట్ల కింద చదువుకునే పిల్ల సంఖ్య రిజిష్టర్‌లో నూటా ఏభైగా నమోదై ఉంది. కానీ ఎప్పుడూ నలభై మందికి మించి స్కూలుకి రావడం నేను చూడ లేదు. ఉద్యోగంలో చేరిన రెండు వారాలలోనే స్కూలు పరిస్థితులన్నీ ఆకళింపు చేసుకున్నాను. మా హెడ్‌మాస్టారు కాస్తా మెత్తని మనిషి.

''పిల్లలు స్కూలుకి రాకపోతే మనమేం చేయగ లమయ్యా?'' అనే తరహాలో మాట్లాడేవాడు.

''అలా కాదు మాష్టారు! వీళ్ల తల్లిదండ్రులను పిలిచి, వాళ్ల పిల్లలు చదువుకోవలసిన అవసరం గురించి చెబుదాం'' అంటూ ఆయన మీద ఒత్తిడి చేసాను రెండుమూడు సార్లు!

ఆయన నా పోరు పడలేక ''సరే.. అలాగే చేద్దాంలే'' అని గ్రామ పెద్దతో చెప్పి, సంతరోజున చాటింపు వేయించి, తల్లిదండ్రుల సమావేశం పెట్టించారు.

''పిల్లలు గొప్పగా బతకడానికి చదువులు ఎంత అవసరమో'' ఒక అరగంట సేపు నేను అనర్గళంగా మాట్లాడాను.


''మా కుర్రోళ్లు ఎంత రాసినా పరీచ్చలు అవటం లేదు'' అని చాలామంది గొణుగుతూ ఉంటే..

''మీకెందుకు? వాళ్లను రేపటినుంచి బడికి ప్రతి రోజూ పంపే బాధ్యత మీరు తీసుకోండి. వాళ్లు ఖచ్చితంగా పాసయ్యే బాధ్యత నేను తీసుకుం టాను'' అంటూ ఆవేశంగా వాగ్దానం చేసేశాను.

''అంతే కాదు, స్కూలు అయిపోయిన తరు వాత సాయంకాలం నా దగ్గరకు పంపండి. వారం దరికీ ఉచితంగా ప్రైవేటు చెప్తాను'' అని కూడా హామి ఇచ్చాను.

''పంతులుగారింత గట్టిగా చెబుతున్నారు కదా! పిల్లకాయల్ని పంపించి చూద్దాం రా!'' అంటూ వాళ్లలో వాళ్లు కాస్సేపు గొణుక్కుని తరువాత ఏక గ్రీవంగా ''పంతులుగారూ! తమరు మా పిల్లల్ని బాగు చేస్తామంటే మాకు మాత్రం సంబరం గాదా?'' అన్నారు.

ఆ తరువాత రోజునుంచి నేను కోరుకున్న మార్పు చోటు చేసుకుంది. తరగతులకు హాజరయ్యే వారి సంఖ్య కూడా పెరిగింది. పొద్దుట ఎనిమిది గంటలనుండి సాయంకాలం ఆరుగంటల వరకూ, గిరిజన పిల్లలకి చదువు చెప్పడంతో నా రోజు గడిచి



పోయేది. రెండు నెలలు తిరిగేనరికి పిల్లల్లో చదువు మీద ఆసక్తి పెరిగింది. వయసులో చిన్నవాడినయి నా,ఊళ్లో పెద్దలకు నా మీద గౌరవం పెరిగింది. నాలుగు నెలలు తిరిగే సరికి, ఆ గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్నాను.

దసరా సెలవుల ముందు ఒకరోజు పొద్దుట పిల్లలచేత దసరా బాణాలు కట్టిస్తూ ఉండగా, ఓ పదిహేనుమంది గ్రామస్థులు తాషామరాలు, వీరాణాలు వాయించుకుంటూ ఊరేగింపుగా మా ఇంటికి వచ్చారు. వాళ్లలో ఓ అరడజను మంది మగవారు, వెనుక మరో పదిమంది దాకా స్త్రీలు ఉన్నారు. వాళ్లు మోసుకు వచ్చిన తాటి పండ్ల బుట్టలు, తేగల కట్టలు, కుంకుడు కాయల మూటలు, చింతపండు దిమ్మలు ముందు వాకిలిలో దించారు.

''దండాలు పంతులూ!'' అంటూ వారందరూ ఒకేసారి చేతులెత్తి నమస్కరించారు.

''ఏమిటిదంతా?'' అని అడిగాను.

''సెలవులకు వెళ్లేటప్పుడు ఇయ్యన్నీ మీ ఊరు తీసుకెళ్లు. మా మగోళ్లు కార్యం మీద గామాంతరం ఎల్తున్నారు. పని సక్కగా పూర్తిచేసుకుని లాబంగా తిరిగి రావాలని దీవించు'' అంటూ ఓ పెద్దావిడ చింతపండు దిమ్మలను నాకు దగ్గరగా తోసింది.

మగవారు ఆరుగురూ నా కన్నా వయసులో కనీసం ఏడెనిమిది సంవత్సరాలయినా పెద్దవారే!

'వయసులో చిన్నవాణ్ణయిన నేను వీళ్లని దీవించడం ఏమిటి?' అనుకుని, ఆ మాటే బయటకి అన్నాను.

''అది మాకెరుకే. నీ నోరు మంచిది. నీ మనసు మంచిది. మా బొట్టికాయలకి నీ వల్లనే నాలుగు ముక్కలొస్తున్నాయి. నువ్వు చెప్పిన ముగర్తానికి మాకు మంచి జరుగుతోంది. అందుకు నీ మాట మీద మాకు గురి కుదిరింది. మా మగోళ్లు కార్యం మీద వెళ్తున్నారు. లాబంగా తిరిగి రావాలని మనసు నిండా దీవించు'' అంది ఆ పెద్దావిడ మళ్లీ. అంతలోనే మగవాళ్లందరూ రెండు చేతులు ఎత్తి నాకు నమస్కరించారు.

నేను వాళ్లని ''ఇష్టకార్య సిద్ధిరస్తు!'' అంటూ చేయెత్తి ఆశీర్వదించాను.

వాళ్లు తృప్తిగా నా వంక చూసారు. పెద్దావిడ మళ్లీ అడిగింది ''అంటే ఏటి?''

''తలపెట్టిన పని ఏ ఆటంకం లేకుండా పూర్తవుతుంది. విజయంతో తిరిగి వస్తారు అని అర్థం'' అంటూ వివరించాను.

వారందరి ముఖాల్లో ఎంతో ఆనందం గమనించాను. వచ్చిన వారందరూ ఒక్కొక్కరే నాకు నమస్కారం పెడుతూ కోలాహలంగా తిరిగి వెళ్లిపోయారు. ఆ గిరిజనుల అమాయకత్వానికి నాకు జాలి కలిగింది. నా నోటి మంచితనం మీద వారికున్న గౌరవానికి ఎంతో తృప్తి కూడా కలిగింది.

'ఇంతకీ వాళ్లు వెళ్లబోయేది ఎక్కడికీ? చేయబోయే కార్యం ఏమిటి?' మాత్రం నేను అడగనూ లేదు! వాళ్లు చెప్పనూ లేదు.

అరుగుమీద కూర్చుని తదేక ధ్యానంతో బాణాలు బిగిస్తున్న ఎనిమిదో తరగతి కుర్రాడి దగ్గరగా వెళ్లి ''వీళ్లందరూ ఎక్కడికెళ్తారా?'' అని అడిగాను.

వాడు తల ఎత్తకుండా వెదురు వంచి తాడు బిగిస్తూ ''రాజస్థానమే'' అన్నాడు.

''రాజస్థానమా? అదెక్కడుందిరా?'' అని ఆశ్చర్యంగా అడిగాను.

''సానా దూరం. మరో దేశం. ఓ మండలం రోజులు పడుతుంది.'' అన్నాడు తల ఎత్తకుండా.

'రాజస్థానమంటే రాజస్థాన్ రాష్ట్రం' అని నాకు అర్థం అయింది.

''అక్కడికెందుకురా?'' అంటూ మళ్లీ అడిగాను.

వాడు తలెత్తి నా వంక ఒకసారి అమాయకంగా చూసి మళ్లీ తన పనిలో నిమగ్నమయ్యాడు.

''నిన్నే అడుగుతున్నా. అక్కడి కెందుకు? వీళ్లేం చేస్తారు అక్కడికెళ్లి?'' అంటూ రెట్టించాను.

''దోపిడీలు'' అన్నాడు వాడు తడుముకోకుండా.

''దోపిడీలా?'' అంటూ ఆశ్చర్యం ప్రకటిస్తూ, ''సరిగా చెప్పరా!'' అన్నాను.

వాడు నా ఆతృత గమనించినట్టున్నాడు. తయారు చేస్తున్న బాణాన్ని పక్కన పెట్టాడు. తరువాత చొక్కాతో ముఖం తుడుచుకుంటూ ''పండగలొస్తున్నాయి కదా! రాజస్థానంలో అయితే బాగా బంగారం దొరుకుతుంది. మా వోళ్లు కిందటేడు, ఆ కిందటేడు కూడా అక్కడికే వెళ్లారు'' అంటూ ఆగాడు.

''సరిగా చెప్పరా'' అన్నాను మళ్లీ.

''వీళ్లందరూ ఈయేళ గుండు గొరిగించేసుకుని, మెడలో జంధ్యాలేసీసుకుని, కషాయం బట్టలు కట్టేసుకుని, తలో కర్రా, చెంబు పట్టుకుని, ఇక్కడి నుండి సాధువు టికెట్టు మీద రాజస్థానం వెళ్లిపోతారు. అక్కడ డబ్బున్న వాళ్ల ఇళ్లకి వెళ్లి పూజలు చేయిస్తామని ఆళ్లను నమ్మించి,ఆళ్ల ఆడోళ్ల బంగారాలు కాజేసి, ఉడాయించి ఇక్కడికొచ్చేస్తారు. కిందటేడు మా అయ్యకూడా వెళ్లాడు. ఈ యేడాది ఒళ్ళు బాగుండక వెళ్లనన్నాడు. పట్టుకొచ్చిన బంగారాన్ని మన ఊరి కంసాలి దగ్గర కరిగించేసి, కడ్డీలు తీసి, పట్నంలో షరాబు కొట్లో అమ్మేస్తారు''

''నాన్నా! ఆ వేళ చింతలిపల్లిలో నీకు తెలియకుండానే, అనాలోచితంగా దోపిడి దొంగలని ఊళ్లు దోచుకోమని 'ఇష్ట కార్య సిద్ధిరస్తు!' అంటూ దీవించి పంపించారు. అవునా?'' అని అడిగింది నవ్వుతూ.

''అవును'' అన్నాను.

''మరి ఈవేళ అన్నీ తెలిసీ – ఒకర్ని రాష్ట్రాన్ని దోచుకోమని, మరొకరిని ఏకంగా దేశాన్నే దోచుకోమని 'ఇష్ట కార్య సిద్ధిరస్తు' అంటూ దీవనలిచ్చి పంపించావు. వీళ్లు గెలిచేక చేసేది అదే కదా! అందుకే నాకు నవ్వొచ్చింది'' అంది.

మాటలు ఆపి అంతలోనే బెదురుగా నా వంక చూస్తూ ''పంతులుగారూ!... నేను చెప్పానని ఎవరితోనూ చెప్పకండేం! మా కులం కట్టు తప్పేనని, నా తాట వలిచేస్తారు!'' అంటూ ఏమీ ఎరగని వాడిలా అక్కడినుండి వెళ్లిపోయాడు.

నాకు కొంతసేపు నోట మాట రాలేదు. నేను వాళ్లని ఆశీర్వదించి పంపించిన సంగతి గుర్తుకు వచ్చింది. 'ఒకవేళ వీడు చెప్పింది నిజమే అయితే నేనెంత తప్పు పని చేసానో?' అని బాధ కలిగింది.

'నాకు తెలియకుండా చేసిన తప్పులే!' అని అంతలోనే నాకు నేను సరిపుచ్చుకున్నాను.

దసరా సెలవులు మా ఊళ్లో గడిపి, చింతలిపల్లి తిరిగి వెళ్లేక, బోడిగుళ్లతో ఆ ఊళ్ళో తిరుగుతున్న నలుగురయిదుగురిని చూసాక, ఆవేళ్టి విషయం నిజమేనని నా కర్థమయింది.

ఆ తరువాత మూడు నెలలకే నేను దోమకాటుతో ఫైలేరియా బారిన పడి అక్కడి ఉద్యోగం వదులుకుని మా ఊరు తిరిగి వచ్చేసాను. టీచరు ట్రైనింగు పూర్తి చేసుకుని, మా ఊళ్లోనే ఉపాధ్యాయునిగా స్థిరపడడం, తరువాత రెండు, మూడేళ్లకి కాబోలు..'చింతలిపల్లి గ్రామంలో దొంగల ముఠా పట్టివేత' అంటూ పేపర్‌లో చదవడం.. ఇలా జరిగిపోయినవన్నీ నా స్మృతి పథంలో కదలాడాయి!

***

''ఏమిటి నాన్నా! అంతలా ఆలోచలో పడ్డావు?'' అన్న మా అమ్మాయి శ్రీదేవి పిలుపుతో ఈ లోకంలోకి వచ్చాను.

''నిన్న రాత్రి చింతలిపల్లి గ్రామం గురించి నీకు చెప్పింది గుర్తుకు వచ్చింది. అయితే దానికీ, దీనికి ఏమిటి సంబంధమా? అని ఆలోచిస్తున్నాను!'' అంటూ ఆమె వంక చూసాను.

''నాన్నా! ఆ వేళ చింతలిపల్లిలో నీకు తెలియకుండానే, అనాలోచితంగా దోపిడి దొంగలని ఊళ్లు దోచుకోమని 'ఇష్ట కార్య సిద్ధిరస్తు!' అంటూ దీవించి పంపించారు. అవునా?'' అని అడిగింది నవ్వుతూ.

''అవును'' అన్నాను.

''మరి ఈవేళ అన్నీ తెలిసీ – ఒకర్ని రాష్ట్రాన్ని దోచుకోమని, మరొకరిని ఏకంగా దేశాన్నే దోచుకోమని 'ఇష్ట కార్య సిద్ధిరస్తు' అంటూ దీవనలిచ్చి పంపించావు. వీళ్లు గెలిచేక చేసేది అదేకదా! అందుకే నాకు నవ్వొచ్చింది'' అంది.

నాకు కొంతసేపు నోట మాట రాలేదు. అలాగే వాలు కుర్చీలో కూలబడి ఉండిపోయాను.

*

(దొంగల కథ చెప్పిన శ్రీ పంతుల సీతాపతిరావు మాష్టారికి కృతజ్ఞతలతో)

**చిరునామా**
**ద్విభాష్యం రాజేశ్వరరావు**
**49-27-33/ఎ, మధురానగర్,**
**విశాఖపట్నం-16. ఫోన్ 0891-2790109**